సత్తెనపల్లిలో అభివృద్ధి పరవళ్లు

- 11, 12 వార్డుల్లో వీధివీధిన సీసీ రోడ్లు
- ముందెన్నడూ లేని విధంగా మౌలిక వసతులు
- రెండు వార్డుల్లో అభివృద్ధికి రూ.4,88,26,900
- రెండు వార్డుల్లో సంక్షేమానికి రూ.16,78,27,088



పట్టణంలోని వెంకారెడ్డి నగర్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్



పట్టణంలో 11వ వార్డు వెంగళరెడ్డి నగర్‌లో నిర్మించిన వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనం

సత్తెనపల్లి: పట్టణ పరిధిలోని వార్డులు అభివృద్ధికి చిరునామాగా నిలిచాయి. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చొరవతో పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిచ్చి ప్రతి వార్డుకు కోట్ల రూపాయల్లో నిధులు మంజూరు చేయడంతో పలు అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగాయి. వీధివీధినా సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టారు. 14వ సచివాలయ పరిధిలోని 11వ వార్డులో రూ.4,07,36,000 అభివృద్ధి పనులు జరగ్గా .. 12వ వార్డులో రూ.80,90,900 అభివృద్ధి పనులు చేశారు.

11వ వార్డులో అభివృద్ధి పనులు ఇలా....

- రూ.95 లక్షలతో డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్
- రూ.4.99 లక్షలతో వెంగళరెడ్డి నగర్‌లో ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు
- రూ.69 వేలతో వెంగళరెడ్డి నగర్‌లో కమ్యూనిటీ హాల్లో సచివాలయం ఏర్పాటుకు మరమ్మతులు
- రూ.18 లక్షలతో ఎన్జీవోస్ కాలనీ ఓపెన్ సైట్‌కి ప్రహరీ
- రూ.1 లక్షతో గ్రావెల్ ఫిల్లింగ్ చేశారు
- రూ.1.50 లక్షలతో హెచ్‌డీపీఈ పైప్ లైన్ నిర్మాణం
- రూ.20 లక్షలతో జెడ్పీ స్థలం అన్యాక్రాంతం కాకుండా ప్రహరీ నిర్మాణం
- రూ.2,66,18,000తో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మాణం

12వ వార్డులో అభివృద్ధి పనులు ఇలా...

- రూ.4.17 లక్షలతో కల్వర్ట్‌ల నిర్మాణం
- రూ.5 లక్షలతో శ్మశాన వాటికలో గ్రావెల్ ఫిల్లింగ్
- రూ.23 లక్షలతో డొంక రోడ్ల నిర్మాణం
- రూ.6 లక్షలతో గ్రావెల్ రోడ్డు (జీఎస్‌పీ) నిర్మాణం
- రూ.1.30 లక్షలతో సచివాలయానికి కూలింగ్ పెయింట్లు
- రూ.41,43,900తో డ్రైన్లు, సీసీ రోడ్ల నిర్మాణం

14వ సచివాలయం సమాచారం..

విస్తీర్ణం	-321.56 ఎకరాలు
కుటుంబాలు	-1,408
జనాభా	-4,035 మంది
ఓటర్లు	-3,532 మంది

14వ సచివాలయంలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా లబ్ధిలో కొన్ని ఇలా...

పథకం	లబ్ధిదారుల సంఖ్య	నగదు (రూ.కోట్లలో)
అమ్మ ఒడి	392	1,65,60,651
జగనన్న విద్యా దీవెన	289	1,07,11,667
జగనన్న వసతి దీవెన	247	39,85,782
రైతు భరోసా	355	1,73,02,600
వైఎస్సార్ పెన్షన్ కానుక	439	4,03,57,750
వైఎస్సార్ చేయూత	174	77,06,250
ఆసరా	458	1,18,00,174
సున్నావడ్డీ	575	16,37,405
కాపు నేస్తం	21	8,55,000
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	128	67,86,570
ఇళ్ల స్థలాలు	49	1,20,54,000
బియ్యం కార్డులు	942	2,05,77,048

అభివృద్ధి దిశగా చర్యలు...



పట్టణంలోని 11వ వార్డులో మునుపెన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు జరిగాయి. వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనం నిర్మాణంతో పాటు ప్రతి వీధిలోనూ సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టారు. మంత్రి అంబటి రాంబాబు ప్రత్యేక చొరవతో అభివృద్ధి పనులు వేగవంతంగా చేశారు.

–చిలుకా నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నేత, 11వ వార్డు

సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం...



పట్టణంలోని 12వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణంతో పాటు వివిధ అభివృద్ధి పనులు చేశాం. ప్రజల అవసరాల మేరకు పనులు చేశాం. మరికొన్ని అభివృద్ధి పనులు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. మంత్రి అంబటి రాంబాబు సహకారంతో అభివృద్ధి పనులు పూర్తి చేయగలిగాం.

–లోక కళ్యాణి, కౌన్సిలర్, 12వ వార్డు



పట్టణంలోని 12వ వార్డులో నిర్మించిన సిమెంట్ రోడ్డు

నేడు సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికలు

సత్తెనపల్లి: బార్ అసోసియేషన్‌లో ఉపాధ్యక్ష, జాయింట్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూనియర్ పదవులకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 141 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. గురువారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. 5.00 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి అనంతరం గెలుపొందిన అభ్యర్థులకు డిక్లరేషన్ అందిస్తారు. బార్ అసోసియేషన్ ఎన్నికల వ్యవహారం ఏకపక్షంగా జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీనియర్ ఆకుల నాగార్జున, లైబ్రేరియన్ కోటగిరి లక్ష్మణ గోవింద చారిలు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి ఎన్నికల అధికారి సయ్యద్ అబ్దుల్ రహీంకు రాజీనామా పత్రాలను అందించారు. ఉపాధ్యక్ష పదవికి బరిలో నిలిచిన బాణావత్ అమరయ్య నాయక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూనియర్ పదవికి బరిలో నిలిచిన ఉడుముల విద్యాసాగర్ రెడ్డి ఎన్నికల నుంచి తప్పుకుంటునట్లు ప్రకటించి ఎన్నికల అధికారికి లేఖలు అందించగా నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తయింది కనుక చేయగలిగేది ఏమి లేదని ఆయన చెప్పారు. ఈ నెల 25న నామినేషన్ల ఉపసంహరణ సాయంత్రం 5 గంటల వరకే జరగాల్సి ఉండగా రాత్రి 7 గంటల వరకు సమయం కేటాయించడం వల్లనే గంగూరి అజయ్‌కుమార్‌ను బలవంతంగా నామినేషన్ ఉపసంహరించుకునేలా ఒత్తిడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఎన్నికల అధికారి సయ్యద్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ నామినేషన్ల ఉపసంహరణకు మొదట సమయం ఫిక్స్ చేయలేదని, ఉపసంహరణకు ఎవ్వరూ రాకపోవడంతో సాయంత్ర 6.30 గంటలలోగా ఉపసంహరించుకోవాలని సమాయం ఫిక్స్ చేశానన్నారు. ఈ క్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి రాజీ చర్చలు జరుగుతున్నాయని, కొంత సమయం కావాలని సీనియర్ న్యాయవాది పిన్నమనేని పాములయ్య కోరడంతో అదనంగా మరో 20 నిమిషాలు ఇచ్చానన్నారు. 6.50 గంటలకు గంగూరి అజయ్‌కుమార్ తన నామినేషన్ ఉపసంహరించుకున్నారన్నారు. దీనిలో తాను ఏకపక్షంగా వ్యవహరించలేదన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు వీరే...





రామచంద్రరావు షేక్ జానీబాషా శిఖా తిమోతి

అచ్చంపేట: అచ్చంపేట మండల వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులను పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. మైనారిటీ సెల్ అధ్యక్షునిగా షేక్ జానిబాషా, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా శిఖా తిమోతి, బీసీ సెల్ అధ్యక్షులుగా గంజినబోయిన రామచంద్రరావు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా గ్రంధి లక్ష్మి తదితరులు నియమితులయ్యారు. వీరంతా పార్టీ స్థాపితం నుంచి పార్టీ అభ్యున్నతికి కృషిచేస్తూనే పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల పట్ల, వైఎస్సార్ సీపీ పట్ల అంకితభావంతో పనిచేయడం వల్లనే వీరికి పదవులు దక్కాయి. అనుబంధ విభాగాలకు ఎంపికైన వారందరినీ మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, జెడ్పీటీసీ తుమ్మా విజయ ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్ తదితరులు అభినందించారు. రానున్న ఎన్నికలలో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు.

గండ్లూరులో నియమావళి వర్తించదా!?



సత్తెనపల్లి: లోక్‌సభ, అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న విషయం తెలిసిందే. కోడ్ అమల్లోకి వచ్చి 11 రోజులు గడిచినా సత్తెనపల్లి మండలం గండ్లూరు గ్రామంలోని సర్పంచ్ విగ్రహం ముసుగు లేకుండా దర్శనమిస్తోంది. గ్రామంలోని సూరయ్య చెట్టు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుడు, స్వర్గీయ మాజీ సర్పంచ్ నలజాల తిరుపతయ్య విగ్రహం మూడు రంగుల కండువాతో కనిపిస్తోంది. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి




నకరికల్లు: శాంతిభద్రతల నడుమ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్‌ఐ పి.రాంబాబు అన్నారు. మండలంలోని చాగల్లు, నకరికల్లు గ్రామాల్లో సీఐఎస్‌ఎఫ్ బలగాలతో బుధవారం పోలీస్ కవాతు నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధానవీధులు కలియతిరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా ప్రయత్నించినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో 144 సెక్షన్ అమలులో ఉన్నందున దానికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపల్లి, అచ్చంపేట గ్రామాలలో...

అచ్చంపేట: రానున్న ఎన్నికలను సజావుగా జరపడంలో భాగంగా మండలంలోని కొతపల్లి, అచ్చంపేట గ్రామాలలో బుధవారం రాత్రి అచ్చంపేట సీఐ షేక్ కరిముల్లాషావలి ఆధ్వర్యంలో 50 మంది బీఎస్‌ఎఫ్ దళంతో పోలీసు కవాతు నిర్వహించారు. వీధులలో కలయ తిరిగారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రలను కాపాడటం ప్రతి ఒక్కరి విధి, అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని రాజకీయ పార్టీల వారు సహకరించాలని కోరారు.

ఆధ్యాత్మిక చింతనను మెరుగు పరుస్తున్న ఉపవాస దీక్షలు



సత్తెనపల్లి, ముప్పాళ్ల: ఉపవాస దీక్షలు ఆధ్యాత్మిక చింతనను మెరుగుపరుస్తాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని 29వ వార్డులో మార్కెట్ ఖాసిం, ముప్పాళ్ళలో హుస్సేన్ బుధవారం రాత్రి నిర్వహించిన ఇఫ్తార్ విందులలో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు స్వయంగా ఆహారం వడ్డించారు. పేరుపేరునా పలకరిస్తూ ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగుర్‌మీరాన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ నాగుల్‌బాషా, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ షేక్ కరీం, వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, ఇందూరి నరసింహారెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు ఉన్నారు.

జగనన్నకు ఓటేద్దాం.. సంక్షేమాన్ని కొనసాగిద్దాం

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

రాజుపాలెం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన పారదర్శక సంక్షేమ పథకాలు పేదల జీవన విధానాన్ని మెరుగుపరిచాయని, ఇలాగే సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నే రావాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని రెడ్డిగూడెం గ్రామానికి ఆయన ద్విచక్ర వాహనంపై యాత్ర బుధవారం నిర్వహించారు. భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో ఆయనను అనుసరించారు. గ్రామానికి చెందిన స్థానిక నాయకులు, మహిళలు, ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన అభిమానులు అధిక సంఖ్యలో ఎదురేగి స్వాగతం పలికారు. జై జగన్... జై అంబటి అంటూ నినాదాలతో హోరెత్తించారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్‌కే బాషా నివాసంలో స్థానికులతో మాట్లాడారు. గ్రామంలో జగనన్న ప్రభుత్వ హయాంలో రూ.16.78 కోట్లు సంక్షేమం, అభివృద్ధి నిధులు అందాయని అన్నారు. రానున్న ఎన్నికలు పురస్కరించుకుని అందరు సమష్టిగా పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, చంద్రమౌళి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత, శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీనియర్ నాయకులు పక్కాల సూరిబాబు, ఎంపీటీసీ మహబూబ్‌బి, మైనార్టీ సెల్ మండల కన్వీనర్ సుభానీ పాల్గొన్నారు.



రెడ్డిగూడెం గ్రామానికి ద్విచక్ర వాహనంపై ర్యాలీతో వస్తున్న మంత్రి అంబటి రాంబాబు

వైఎస్సార్ సీపీ విజయం చారిత్రక అవసరం

సత్తెనపల్లి: భావితరాల ఉజ్వల భవిష్యత్తుకు వైఎస్సార్ సీపీ విజయం చారిత్రక అవసరమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన గుజ్జర్లపూడి కృపావరంను అభినందిస్తూ పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కృపావరం ఎప్పటి నుంచో పార్టీకి కట్టుబడి పనిచేస్తున్నాడని, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. బడుగు, బలహీన వర్గాలకు వైఎస్సార్ సీపీ అండగా ఉందని, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా... పారదర్శక సంక్షేమం అమలు కావాలన్నా వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. కృపావరంకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కృపావరం మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన మంత్రి అంబటి రాంబాబుకు రుణపడి ఉంటానని, పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కృపావరంను ఘనంగా సత్కరించారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలుకా జైపాల్, రాష్ట్ర కార్యదర్శి కోడిరెక్క దేవదాస్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, నాయకులు పెద్దింటి నాగేశ్వరరావు, తుమ్మల వెంకటేశ్వరరావు, నందిగం ఆదాం, గుజ్జర్లపూడి చంటి, చిలుకా నాగేశ్వరరావు, గొల్లపల్లి నాగేశ్వరరావు, శిరిగిరి వెంకట్రావు, బండారు అనిల్, వేల్పుల అఖిల్, నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు కౌన్సిలర్లు, ఉన్నారు.



కృపావరంను సత్కరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు, నాయకులు

మైనార్టీల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

అమరావతి: నాడు రాజన్న పాలనలో నాలుగు శాతం రిజర్వేషన్‌తో మైనార్టీలకు అన్ని రంగాలలో అవకాశాలను కల్పిస్తే నేడు జగనన్న వారి అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను అమలు చేశారని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యుడు నంబూరు శంకరరావు అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని మునగోడులోని ముస్లిం కాలనీలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ షేక్ హఫ్మీ, మాజీ ఎంపీపీ వెంపా జ్వాలలక్ష్మీనరసింహారావు, గ్రామ సర్పంచ్ బంకా విష్ణు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

మల్లాది, బలుసుపాడులో ఇంటింటి ప్రచారం

అమరావతి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల సుపరిపాలనను వివరిస్తూ జగనన్నను మరొక్కసారి గెలిపించాలని నంబూరు వసంతకుమారి తదితర కుటుంబసభ్యులు బుధవారం మండల పరిధిలోని మల్లాది, పెదకూరపాడు మండలం బలుసుపాడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాది, బలుసుపాడు గ్రామాలలో ఎస్సీ, బీసీ, ఎస్టీ కాలనీలలో ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, మాజీ ఎంపీపీ వెంపా జ్వాలాలక్ష్మీనరసింహారావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు బచ్చు హనుమంతరావు, వెంపా వాసు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

భగత్‌సింగ్ పోరాట పటిమ యువతకు స్ఫూర్తి

నకరికల్లు: దేశాన్ని పట్టిపీడిస్తున్న బ్రిటీష్ వారిని గడగడలాడించిన యువకుడు భగత్‌సింగ్ యువతకు స్ఫూర్తిదాయకమని పీడీఎం రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంసెంటర్‌లో భగత్‌సింగ్ వర్ధంతి సభను బుధవారం నిర్వహించారు. సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లదొరల పాలనపై పోరాటం చేసిన గొప్ప దేశభక్తులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లంటూ కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, పీడీఎం సీనియర్ నాయకులు వై.వెంకటేశ్వరరావు, రామారావు, భారత్ బచావో గుంటూరు, కృష్ణా జిల్లాల ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా నవజ్యోతి, పీడీఎం జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి, ఎంసీపీ(ఐ)యు జిల్లా మహిళా అధ్యక్షురాలు గాదె కుమారి, మాల మహానాడు సోషల్ మీడియా ఇన్‌చార్జి గోదా బాల, సీపీఎం, రైతు, కౌలు రైతు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

బాలికలకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు

రాజుపాలెం: మండల కేంద్రంలోని రాజుపాలెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినులకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ టాస్క్‌ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో బుధవారం రక్త పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా బ్రాహ్మణపల్లి యూపీ పాఠశాల విద్యార్థినులకు రక్త పరీక్షలు నిర్వహించారు. రెండు పాఠశాలల్లో కౌమారదశలో ఉన్న 40 మంది బాలికలకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు చేశారు. 20 మంది బాలింతలు, గర్భిణులకు కూడా రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నీలకంఠేశ్వరరావు, డీపీవో ఒన్నూరు బాషా, బీపీహెచ్ఎన్‌వో సురేఖ, డాక్టర్ వెంకట కృష్ణకుమార్, హెల్త్ సూపర్‌వైజర్ జీవన్‌రావు, ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

క్రోసూరు: ఎన్నికలు, ఓటు, ఓటు హక్కు ద్వారా దేశానికి మంచి పాలకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, కాబట్టి ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగపరచుకుని తమ ప్రతినిధిని తప్పనిసరిగా ఎన్నుకోవాలని పెదకూరపాడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.శ్రీరాములు అన్నారు. బుధవారం క్రోసూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్(సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం)పై అవగాహన నిర్వహించారు. కార్యక్రమానికి కో ఆర్డినేటర్‌గా సాంబశివరావు నిర్వహించగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో ఎన్నికలు శాంతియుతంగా జరుగుతాయన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు పొంది తప్పనిసరిగా సద్వినియోగ పరచుకోవాలన్నారు. తమకు నచ్చని అభ్యర్థి ఉంటే నోటా ఆప్షన్ కూడా ఉంటుందన్నారు. నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే సరైన అభ్యర్థి లేరని ఓటు ద్వారా తెలపడమేనని అన్నారు. ఏడాదిలో ఎప్పుడైనా ఓటుకు దరఖాస్తు చేయవచ్చన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రతి నాలుగు నెలలకు విచారణ జరిపి ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఓటు శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం కళాశాలలో ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సుల భద్రత గదులను పరిశీలించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల డీటీ తులసీరాం, ఏఆర్వో (క్రోసూరు తహసీల్దార్) ఎం.సువర్ణ, పాలిటెక్నికల్ కళాశాల హెచ్‌వోడీలు ఆర్వీఎల్ ప్రసన్నరాణి, డేవిడ్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెదకూరపాడు నియోజకవర్గ ఎన్నికల అధికారి కె.శ్రీరాములు

వసతులు ఉన్నాయి.. వైద్య సేవలు లేవు

ముప్పాళ్ళ: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటల వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పించినా సిబ్బంది పనితీరులో మాత్రం మార్పు కనిపించక పోవటాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆకస్మిక తనిఖీలో గుర్తించారు. డీఎమ్‌హెచ్‌వో బీ రవి మంగళవారం రాత్రి గం.10.30 గంటలకు ముప్పాళ్ళ పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆ సమయంలో విధుల్లో ఉండాల్సిన వైద్య సిబ్బంది ఎవరూ కనిపించక పోవటంతో వెనుదిరిగారు. వాచ్‌మెన్ మాత్రమే అందుబాటులో ఉండటాన్ని గుర్తించారు. పీహెచ్‌సీలో మొత్తం ముగ్గురు స్టాఫ్ నర్స్‌లకు గాను రాత్రి డ్యూటీలో ఉండాల్సిన స్టాఫ్ నర్స్ విధుల్లో లేకనపోవటాన్ని గుర్తించారు. తనిఖీలో గుర్తించిన అంశాలపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 24 గంటల ఆసుపత్రిలో ఎవరో ఒకరు వైద్య సేవలందించాల్సి ఉందని, ఎవరూ లేకపోవటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం పీహెచ్‌సీలలో వైద్య సేవలందించేందుకు ఎన్నో వసతులు కల్పించిందని చెప్పారు. పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ జయకృష్ణ మాత్రం భిన్నంగా స్టాఫ్ నర్స్ వీక్లీ ఆఫ్ కావటంతో విధులకు హాజరు కాలేదని సమాధానం చెబుతుండటం గమనార్హం. ఎవరో ఒకరు విధుల్లో ఉండాలి కదా అని ప్రశ్నిస్తే సమాధానం దాటవేస్తున్నారు. అనంతరం సత్తెనపల్లి మండలంలోని పణిదం పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సమయంలో సిబ్బంది అందుబాటులో ఉండటంతో డ్యూటీ రికార్డులు పరిశీలించారు. సిబ్బంది విధుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.



పణిదం పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎమ్‌హెచ్‌వో రవి





పెదకూరపాడులో పార్టీలో చేరుతున్న టీడీపీ నాయకులు | పార్టీలో చేరిన చంద్రాజుపాలెం వాసులు | వైఎస్సార్సీపీలో చేరిన అందుకూరు టీడీపీ కార్యకర్తలు

పెదకూరపాడు నియోజకవర్గంలో టీడీపీపై కేడర్ విశ్వాసం కోల్పోతోంది. వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ, జనసేన కార్యకర్తల చేరికలు పెరుగుతున్నాయి. మంగళవారం రాత్రి, బుధవారం పెదకూరపాడు, బెల్లంకొండ, క్రోసూరు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు మాట్లాడుతూ టీడీపీపై ఆ పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తలకు నమ్మకం లేకుండాపోతుందని వైఎస్సార్‌సీపీలో చేరిన వారు, పార్టీ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పని చేసి వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

- పెదకూరపాడు,క్రోసూరు,బెల్లంకొండ





వైఎస్సార్సీపీలో చేరిన ఊటుకూరు టీడీపీ కార్యకర్తలు | వైఎస్సార్సీపీలో చేరిన హసనాబాద్ టీడీపీ కార్యకర్తలు | వైఎస్సార్సీపీలో చేరిన నాగవరం టీడీపీ కార్యకర్తలు